# జీనియస్ ఉన్నత పాఠశాల - భువనగిరి

## సంగ్రహణాత్మక - మూల్యాంకనం - 2

విషయం - తెలుగు

పేరు - తరగతి-6వ మార్కులు-50

I క్రింది గద్యాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి. 5x1=5

జాతరకు ప్రత్యేకంగా గిరిజన పురోహితులుంటారు. వారు నియమనిష్ఠలతో జాతర చేస్తారు. చిలకలగుట్టను పుణ్యకోటలు గిరిజనులు పవిత్రమైనదిగా భావిస్తారు. జాతరకు ముందర ఒక కోయ యువకుడు చిలకలగుట్ట మీదికి పోయి పసుపు, కుంకుమ ఉన్న భరిణను, వెదురుగడను తెచ్చి గద్దెలపై నిలపడంతో జాతర మొదలవుతుంది. అందరు పూనకంలో ఉంటారు. సమ్మక్క గాయపడ్డ చోటును తల్లి గద్దె అని, సారలమ్మ వీర మరణం పొందిన చోటును పిల్ల గద్దె అని అంటారు. ఈ విధానాన్ని "దేవతలను ఆహ్వానించడం" అంటారు. మూడవ రోజు దేవతల వన ప్రవేశంతో జాతర ముగుస్తుంది.

ప్రశ్నలు

1, జాతర కార్యక్రమాన్ని ఎవరు నిర్వహిస్తారు?

2, చిలకల గుట్టను గిరిజనులు ఎలా భావిస్తారు?

3, జాతర ఎలా మొదలవుతుంది?

4. తల్లి గద్దె, పిల్ల గద్దె అని వేటిని అంటారు?

5. జాతర ఎలా ముగుస్తుంది?

II స్వీయరచన. 4x4=16

(అ) క్రింది వాటిలో ఏవైనా నాల్గింటికి సమాధానాలు రాయండి.

1, వర్షాల కోసం ఎవరెవరు ఎదురుచూస్తారు? ఎందుకు?

2, దేశానికి నీతికర్మశీలుర ఆవశ్యకత ఏమిటి?

Scanned with CamScanner

3, మనం ఇతరులకు మేలు చేయాలి? ఎందుకు?

4, తిప్పన పోతనలను రామలక్ష్మణులతో ఎందుకు పోల్చారు?

5. యాత్రలకు వెళ్ళేటప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?

---

(ఇ) క్రింది వాటిలో ఏదైనా ఒక్క ప్రశ్నకు పది వాక్యాలలో సమాధానం రాయండి. 1x8=8

1, చీమలబారు కవితా సారాంశాన్ని మీ సొంత మాటల్లో రాయండి

(లేదా)

2, "కుటుంబ సంస్కృతి" గురించి రాయండి?

---

III పదజాలం - వినియోగం.

(అ) క్రింది పదాలకు అర్థాలు రాయండి. 5x1=5

1, పచ్చిక 2, అనుబాడు 3, ఆనందం 4, గుడి 5, కృషీకుడు

(ఇ) క్రింది పదాలకు వికృతి రూపాలు రాయండి. 3x1=3

1, భోజనం 2, శక్తి 3, పుస్తకం.

2, క్రింది పదాలతో సొంతవాక్యాలు రాయండి. 2x1=2

1, మేలు 2, ఆసక్తి.

---

IV వ్యాకరణాంశాలు

(అ), మీకు తెలిసిన రెండు స్త్రీలింగ, పుంలింగ, నపుంసక లింగ పదాలు రాయండి. 3x1=3

1, స్త్రీలింగ పదాలు ______, ______

2, పుంలింగ పదాలు ______, ______

3, నపుంసక లింగ పదాలు ______, ______.

Scanned with CamScanner

8) క్రింది ఖాళీలను సరైన విభక్తి ప్రత్యయాలతో పూరించి అవి ఏ విభక్తులో రాయండి. 4×1=4

1. చదువు ______ మూలం శ్రద్ధయే. (          )

2. చెరువు ______ బట్టలు ఉతకరాదు. (          )

3. పనివారలు పాల ______ పిదుస్తున్నారు. (          )

4. అతడు కుంచె ______ చిత్రాలు గీశాడు. (          )

9) క్రింది వాక్యాలలో గీత గీసిన పదాలు ఏ భాషా భాగాలో గుర్తించి రాయండి. 4×1=4

1. రవి పాఠం <u>చదివాడు</u>. ______________

2. రాముడు <u>సీతతో</u> కలిసి అడవికి వెళ్ళాడు. ______________

3. <u>అయ్యో</u>! అంత పని జరిగిందా? ______________

4. <u>ఆమె</u> బాగా పాటలు పాడుతుంది. ______________

Scanned with CamScanner